పిల్లల కొరకు బైబిలు

బప ఘమతులు

# పేతురు యొక్క ప్రార్ధనా శక్తి



వ్రాసిన వారు: Edward Hughes


వివరించిన వారు: Janie Forest
Alastair Paterson


దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.


సమర్పించు వారు: Bible for Children
www.M1914.org



©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



అపొస్తలుడైన పేతురు
దేశమంత సంచరించి
యేసును ప్రకటించుచు
లుద్ద అను ప్రదేశమునకు
వచ్చాడు.

అక్కడ ఎనిమిది
సంవత్సరములనుండి
మంచముపై ఉండి
పక్షవాయువుతో
బాధపడుచున్న మనుష్యుని
చూసి పేతురు అతనితో-
యేసుక్రీస్తు నిన్ను
స్వస్థపరచుచున్నాడు, నీ
పరుపెత్తుకొని నడువు అని
చెప్పినప్పుడు ఆమనుష్యుడు
వెంటనే లేచి నిలబడ్డాడు.



దీనిని చూచిన
అనేకమంది ప్రజలు
ప్రభువు వైపు తిరిగారు.





దొర్కా అను పేరుగల మంచి
క్రైస్తవురాలు యొప్పేలో
మరణించింది. ఆమె స్నేహితులు
ఆమె శవమును కడిగి మేడగదిలో
పరుండబెట్టి ఆమె కొరకు
ప్రలాపించారు.



లుద్ద యొప్పేకు దగ్గరగా
ఉండుటచేత పేతురు
అక్కడ ఉన్నాడని శిష్యులు
విని, ఆలస్యము చేయక
తమ యొద్దకు రావలెనని
పేతురుకు కబురుపంపారు.



పేతురు వచ్చినప్పుడు వారు అతనిని మేడ గదిలోనికి తీసుకుపోయారు. విధవారాండ్రందరు వచ్చి ఏడ్చుచు దొర్కా తమతోకూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలను వస్త్రములను అతనికి చూపించారు.

పేతురు అందరిని బయటకు
పంపి మోకాళ్లూని ప్రార్ధన చేసి
శవమువైపు తిరిగి "దొర్కా,
లెమ్ము" అనగానే ఆమె
కన్నులు తెరచి పేతురును
చూచి లేచి కూర్చున్నది.





పేతురు ఆమెకు చెయ్యి
యిచ్చి లేవనెత్తి, పరిశుద్ధులను
విధవరాండ్రను పిలిచి
ఆమెను సజీవురాలిగా వారికి
అప్పగించాడు. ఇది యొప్పే
అంతట తెలిసినప్పుడు
అనేకులు ప్రభువునందు
విశ్వాసముంచారు.

పేతురు యొప్పేలో సముద్రపు దరినున్న సీమోను అను
ఒక చర్మకారునివద్ద అనేకదినములు నివసించాడు. ఒక
దినమున అతడు మేడపైకి ఎక్కి ప్రార్థించుచుండగా

ముగ్గురు మనుష్యులు పేతురును
వెదకుకుంటు వచ్చారు.




ఈ ముగ్గురు మనుష్యులు కొర్నేలి అను భక్తిపరుడైన ఒక
రోమా అధికారి యొక్క సేవకులు. దర్శనములో దేవుని
దూత కొర్నేలితో- యొప్పేకు  మనుష్యులను పంపి పేతురును
పిలిపించుము;
అతడు సముద్రపు
దరినున్న సీమోను
అను ఒక చర్మకారుని
యింట దిగియున్నాడు, నీవు
చేయవలసినది అతడు నీకు
బోధిస్తాడు అని
చెప్పాడు.

మేడ గదిలో ప్రార్థించుచుండగా పేతురు ఒక దర్శనమును చూచాడు.
ఆ దర్శనములో నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటివంటి ఒక
విధమైన పాత్ర భూమిమీదికి దిగివచ్చుట
చూశాడు. అందులో అనేకమైన పక్షులు
జంతువులు
ఉన్నాయి.



పేతురు దేవునితో అవి అపవిత్రమైనవని చెప్పాడు. అంటే అపవిత్రమైన జంతువులను పక్షులను మత నిష్ఠగల యూదులు తినరు. అకస్మాత్తుగా ఆకాశమునుండి వాటిని చంపి తినమని ఒక శబ్దము వినిపించింది.



వద్దు ప్రభువా- నిషిద్ధమైనది
అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడును
తినలేదని పేతురు చెప్పగా మరల
రెండవ సారి ఆ శబ్దము వినబడి-
దేవుడు పవిత్రముగా చేసినవాటిని నీవు
నిషిద్ధమైనవాటిగా ఎంచవద్దు అని
అతనికి వినబడింది. ఈలాగు
మూడుసార్లు జరిగింది. వెంటనే
ఆ పాత్ర ఆకాశమునకు
ఎత్తబడింది.



ఈ దర్శనము యొక్క భావమును పేతురు
అర్ధము తెలుసుకోలేకపోయాడు. అతడు
దీనిని గురించి ఆలోచించుచుండగా దేవుడు
పేతురుతో– ముగ్గురు మనుష్యులు నిన్ను
వెదకుచున్నారు. నీవు
వారితో వెళ్లు అని
చెప్పాడు.



తన యింటికి పిలువనంపించి నీవు చెప్పు మాటలు వినవలెనని పరిశుద్ధదూత చేత బోధించబడి కొర్నేలి మమ్ములను నీ యొద్దకు పంపాడని వారు పేతురుతో చెప్పారు. దేవుడే వారిని నడిపించాడని పేతురు తెలుసుకొని తన ఆరుగురు స్నేహితులతో కలిసి కొర్నేలి యింటికి వెళ్లాడు.





బహుశా పేతురు అన్యుడైన కొర్నేలి యింటిలోకి ప్రవేశిస్తుండగా దేవుడు అందరినీ ప్రేమిస్తున్నాడని ప్రజలందరు యేసును లోకరక్షకుడిగా అంగీకరించాలని దేవుడు కోరుకుంటున్న విషయాన్ని అర్థము చేసుకొనిఉంటాడు. పేతురు లోపలికి రాగా కొర్నేలి అతని పాదముల మీద పడి నమస్కారము చేశాడు.



పేతురు అతనిని లేవనెత్తి "నేను కూడ నరుడనే" అని కొర్నేలితో చెప్పాడు. యింటిలో అనేకులు కూడియుండుట చూచి పేతురు వారితో- "అన్యజాతివానితో సహవాసము చేయుటయైనను, అట్టివానిని ముట్టుకొనుటయైనను యూదునికి ధర్మము కాదని మీకు తెలుసు."



"కాని ఏ మనుష్యుడును నిషేధింపదగినవాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించియున్నాడు" అని వారితో చెప్పాడు.



పేతురు అక్కడనున్న యూదులుకాని అన్యజనులకు యేసు దేవుని కుమారుడని ఆయన సిలువపై మరణించి మూడవదినమున తిరిగిలేచి లోకరక్షకుడయ్యాడు అని ప్రకటించాడు. పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అందరిమీదికి పరిశుద్ధాత్ముడు వచ్చాడు. వారందరూ దేవుని స్తుతించారు. పరిశుద్ధాత్మ అన్యజనులమీద కుమ్మరింపబడడం చూచి పేతురుతో వచ్చిన స్నేహితులు ఆశ్చర్యపోయారు. పేతురు వారికందరికి బాప్తీస్మమిచ్చాడు.



అన్యజనుల యొద్దకు పోయినందుకు యెరూషలేములో ఉన్నవారు పేతురుతో వాదము పెట్టుకొన్నారు. అప్పుడు పేతురు తాను కొర్నేలి ప్రార్థన చేయుచుండగా జరిగిన విషయములను వారికి వివరించినప్పుడు వారు మరేమియు అడ్డము చెప్పక దేవుని మహిమపరచారు.



పేతురు యొక్క ప్రార్ధనా శక్తి

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు 9-12 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.